

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, జూన్ 13, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 95క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 38.655 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 375, పెన్నా డెల్టాకు 3850, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 93.839మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# పేదల సొంతింటి కల సాకారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### - అర్హులను గుర్తించి ఇళ్ల స్థలాలను కేటాయించండి



**కోవూరు, జూన్ 13 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో నేటికీ సొంత ఇళ్ల లేని నిరుపేదలను గుర్తించి అటువంటి వారికి ఇంటి స్థలాలను మంజూరు చేసేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె నివాసంలో గృహ నిర్మాణ , రెవెన్యూ అధికారులతో హౌసింగ్‌పై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు కావాలని 1600 మంది దరఖాస్తు చేసుకుని ఉన్నారన్నారు. రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ అధికారులు సమన్వయం చేసుకుని అర్హులను గుర్తించి వారికి ఇంటి స్థలాలను మంజూరు చేయాలని కోరారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములతో పాటు గత ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీల పేరుతో ఏర్పాటు చేసిన లేఅవుట్లలో మిగిలి ఉన్న ప్లాట్లను గుర్తించి అర్హత కలిగిన వారందరికీ ఇళ్ల స్థలాలు అందించేలా చూడాలన్నారు. ముఖ్యంగా అర్హత ఉన్న పేదలకు న్యాయం చేసే దిశగా చొరవ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన కాలనీల్లో మిగులు స్థలాలను గుర్తించాలన్నారు. ఇళ్ల పట్టాల పంపిణీ పేరుతో గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను అరికట్టాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పేదల ఇళ్ల స్థలాల కోసం భూ సేకరణ చేస్తామన్నారు. లబ్దిదారుల ఎంపిక పూర్తయ్యాక ప్రదానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం ద్వారా పేదలకు ఉచితంగా ఇళ్లు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్, హౌసింగ్ డీఈ వెంకటేశ్వర్లురెడ్డి, తహసీల్దార్లు సీహెచ్ సుబ్బయ్య, స్ఫూర్తి, వెంకటేశ్వర్లు, ఐదు మండలాలకు సంబంధించిన హౌసింగ్ ఏఈలు ఉన్నారు.

## సీఈఓగా పూర్తి అదనపు బాధ్యతలు తీసుకున్న మోహన్ రావ్



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 13, ప్రభాతవార్త** జిల్లా ప్రజా పరిషత్ సీఈఓగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన మోహన్ రావు, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, జూన్ 13, ప్రభాతవార్త** తిరుపతిలో పుంగనూరు ఎమ్మెల్యే మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిశారు. పెద్దిరెడ్డితో చంద్రశేఖర్ రెడ్డి పలు విషయాలను చర్చించారు.

## భారీ ఎత్తున నగదు పట్టివేత



**మర్రిపాడు, జూన్ 13, ప్రభాతవార్త :** మండలంలోని జిల్లా సరిహద్దు వద్ద గుర్తుతెలియని కారు కలకలం స్థానికుల సమాచారంతో బాట సింగనపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై MP 09 ZJ 1076 రిజిస్ట్రేషన్ కియా కారును స్వాధీన పరుచుకున్న పోలీసులు కారులో భారీ ఎత్తున నగదు తరలిస్తూకారు వదిలి నగదుతో పరారైన డ్రైవర్,మరో వ్యక్తి గుజరాత్ కు చెందిన ఓ వ్యాపార వేత్త ఇచ్చిన పిర్యాదుతుతో రంగంలోకి దిగిన పోలీసులు నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని రహస్యంగా విచారిస్తున్నట్లు సమాచారం ఈ ఘటనతో ఒక్క సారిగా యాక్టివ్ అయిన జిల్లా పోలీసు యంత్రాంగం మర్రిపాడు (మం) బాటా సింగనపల్లి సమయపంలో 565 జాతీయ రహదారిపై నిన్న ఉదయం నుండి ఆగి ఉన్న కారు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకొని కారును పరిశీలించి అనుమానస్పద కారుగా గుర్తించి స్టేషన్ కు తరలింపు. మధ్యప్రదేశ్ రాష్ట్ర రిజిస్ట్రేషన్ గా గుర్తించిన పోలీసులు. కారులో భారీగా నగదు తరలించినట్లు సమాచారం రావడంతో గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు. కారు వదిలేసి పారిపోయిన నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు స్టేషన్ కు తరలింపు. పోలీసులు నిందితుల నుండి భారీగా నగదును స్వాధీనం చేసుకున్నట్లు అనుమానం. వివరాలను గోప్యంగా ఉంచిన పోలీసులు.

# విలువలతో కూడిన విద్యను అందించడమే విపిఆర్ విద్యా లక్ష్యం

### - విపిఆర్ విద్య పాఠశాలలో విద్యార్థులకు కిట్ల పంపిణీ
### - పేద పిల్లల ఉన్నత చదువుకు కృషి చేస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
### - సమాజాన్ని మార్చే శక్తిగా ఎదగాలి - ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి





**నెల్లూరు రూరల్, జూన్ 13, ప్రభాతవార్త** విలువలతో కూడిన విద్యను అందించడమే విపిఆర్ విద్య పాఠశాల లక్ష్యమని, ఆ లక్ష్య సాధనకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషి చేస్తున్నారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న కనుపర్తిపాడులోని విపిఆర్ విద్య పాఠశాలలో శుక్రవారం స్కూల్ కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ ఏడాది నూతనంగా అడ్మిషన్లు పొందిన విద్యార్థులతో పాటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే, ఫౌండేషన్ చైర్ పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను నిరుపేద పిల్లలకు అందించేందుకు 2016లో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ విద్య పాఠశాలను ప్రారంభించారన్నారు. స్థాపించిన నాటి నుంచి నేటి వరకు పేద పిల్లలకు మంచి విద్యను అందిస్తూ పాఠశాల ముందుకు సాగుతుందన్నారు. ఇందుకు కారణమైన ప్రిన్సిపాల్‌ను, అదేవిధంగా అధ్యాపక బృందాన్ని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. పేద పిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడమే విపిఆర్ విద్య పాఠశాల ప్రధాన లక్ష్యమని ఆమె ఉద్ఘాటించారు. పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉన్నత చదువులు చదివించేందుకు వీపీఆర్ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. ఈ ఏడాది 587 మార్కులు సాధించిన గాయత్రి అనే విద్యార్థిని ఉన్నత చదువులకు విపిఆర్ ఫౌండేషన్ సహాయం చేస్తుందన్నారు. విద్య విలువ తెలిసిన వ్యక్తి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని, ఆయన సేవా తత్పరతకు విపిఆర్ విద్య ఒక కొలమానమని చెప్పారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పాఠశాల విద్య అభివృద్ధి చెందుతుందని, ఇటీవల షైనింగ్ స్టార్ అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులను సన్మానించడం గొప్ప విషయం అన్నారు. ఇటీవల షైనింగ్ స్టార్ అవార్డు కార్యక్రమంలో పాల్గొన్న ముగ్గురు దివ్యాంగ విద్యార్థులను ఉన్నత చదువులు చదివించేందుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. విపిఆర్ లాంటి వ్యక్తిని ఇన్స్పిరేషన్‌గా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. మీ ద్వారా మరో 10 మంది విద్యార్థులకు మేలు జరిగేలా కృషి చేయాలని ఆమె కోరారు. పిల్లల విద్యాభివృద్ధిపై ఆయా తల్లిదండ్రులు తప్పకుండా దృష్టి సారించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అన్నారు. క్రమశిక్షణ నేర్పించాల్సిన బాధ్యత అటు పాఠశాలతో పాటు ఇటు తల్లిదండ్రులపై కూడా ఉంటుందని చెప్పారు. రోజులో ఒక గంట సమయం విద్యార్థులతో గడిపితే అనేక విషయాలు తెలుస్తాయని అన్నారు. విపిఆర్ విద్య పాఠశాల నుంచి బయటకు వచ్చిన విద్యార్థి అంటే సమాజంలో ఒక గౌరవం ఏర్పడాలన్నారు. ఇక్కడ క్రమశిక్షణ చాలా ముఖ్యమని, క్రమశిక్షణ లేని విద్యార్థులను ఇంటికి పంపే విషయంలో ఎలాంటి సంకోచం ఉండదన్నారు. కాబట్టి విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి సమాజాన్ని తీర్చిదిద్దేలా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం కావాలా

### : కరెంటు బిల్లు తీసుకొని రండి : గత ప్రభుత్వం ఇదే విధానం
### : ఈ ప్రభుత్వం ఇదే విధానం మార్పు ఎక్కడ !



**బుచ్చి జూన్ 13, ప్రభాతవార్త :** కొత్త రేషన్‌కార్డు కావాలా. అయితే కరెంటు బిల్లు తీసుకొని రండి తల్లికి వందనం రాలేదు. కరెంటు బిల్లు తీసుకొని రండి. గత ప్రభుత్వం ఇదే విధానం, ఈ ప్రభుత్వం కూడా ఇదే విధానామా! కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలులు ఏమ్యాయి ! అంటు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం హయాంలో 3 వందలు యూనిట్లు దాటితే నిర్లాక్ష్యంగా అమ్మ ఒడి వచ్చేది కాదు. సంక్షేమపథకాలు వచ్చేవి కాదు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖా మంత్రి నారాలోకేష్ మా ప్రభుత్వం వస్తే విద్యుత్ బిల్లులతో సంబంధం లేకుండా సంక్షేమపథకాలు అమలు చేస్తామన్నారు అవన్ని ఎన్నిల వరకు వాగ్దానాలేనా అంటు ప్రజలు తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు. చిరు వ్యాపారాలు టిఫిన్ అంగడి, కూల్‌డ్రింక్ షాపు వంటివి వున్నవారికి కేటగిరి -1 ఒకమీటర్, కేటర్-2 ఒక మీటర్ వుండేవి, కేటగిరి-2 అనేది బ్రతుకు దెరువు కోసం అయితే గత ప్రభుత్వం హయాంలో రెండు మీటర్లు యూనిట్లు కలిపి సంక్షేమపథకాలు ఎత్తివేసేవారు. అప్పట్లో టిడిపి నాయకులు ఇది అన్యాయం అంటు నినదించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని మరచిపోయి గత ప్రభుత్వ విధానాలు అమలు చేయడం ఏమిటని విమర్శలు చేస్తున్నారు.ప్రస్తుతం ఎంత పేదవాడైనా సెల్‌ఫోన్, ఇంట్లో టివి,మిక్సి,వాషింగ్ మిషన్, ఫ్యాను,లైట్లు, అన్ని వినియోగిస్తున్నారు. కరెంటు బిల్లుకు సంక్షేమపథకాలకు లింకు ఏమిటి అంటు ప్రశ్నిస్తున్నారు. సంవత్సరంలో ఎండకాలం కరెంటు ఒక విధంగా కాలుతుంది. వర్షాకాలంలో ఒక విధంగా కాలుతుంది. చలికాలంలో ఒక విధంగా కాలు తుంది. అసలు విద్యుత్ యూనిట్లకు సంక్షేమపథకాలకు లింకు ఏమిటి. గత ప్రభుత్వానికి మీకు తేడా ఏమిటి అంటు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా పాలకులు స్పందించి సంక్షేమపథకాలకు కరెంటు యూనిట్లు విధానం, ఇంటి కొలతలు తీసి ఎత్తి వేయడం వంటివి ఎత్తి వేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు

### బుచ్చిలో ఓ రైసు మిల్లుకు తరలిస్తున్నట్లు సమాచారం




**సంగం జూన్ 13 ప్రభాతవార్త** సంగం మండలం టోల్గేట్ సమీపంలో అక్రమ రేషన్ బియ్యం వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. వాహనంలో సుమారు రెండున్నార టన్నుల రేషన్ బియ్యం గుర్తించి పోలీసులు వాహనాన్ని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్ కు తరలించారు. చేజర్ల మండలం నాగులు వెల్లటూరు నుండి బుచ్చిరెడ్డిపాళెంలో ఒ రైసు మిల్లుకు తరలిస్తున్నట్లు సమాచారం. అయితే గతం కొంత కాలంగా బుచ్చిరెడ్డిపాళెంలోని ఓ రైసు మిల్లులకు రేషన్ బియ్యం పెద్ద ఎత్తున వస్తున్నట్లు సమాచారం. అధికారులు ఆరా తీస్తే చాలా విషయాలు బయటకు వస్తాయి.




## రోడ్డు ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ



**నెల్లూరు, జూన్ 13, ప్రభాతవార్త -వైద్యం** వెంకటాచలం మండలం సర్వేపల్లి సమీపంలోని మల్లుగుంట సంఘం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఇడిమేపల్లి నుంచి జోసఫ్‌పేటకు నారేత వేసేందుకు కూలీలతో వెళ్తున్న ఆటో. మల్లుగుంట సంఘం వద్ద బైక్ ను తప్పించబోయి ప్రమాదానికి గురైన ఆటో.. ఒక మహిళ మృతి, ఆరేడుగురికి గాయాలు. నెల్లూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించిన సోమిరెడ్డి. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు సూచన.

# 15 నుంచి వేంగమాంబ తిరునాళ్ళు




**దుత్తలూరు, జూన్ 13, ప్రభాతవార్త :** మెట్టప్రాంత ఆరాధ్యదైవం భక్తుల కొంగుబంగారం నర్రవాడ వేంగమాంబ పేరంటాలు అమ్మవారి తిరునాళ్ళు 15వ తేది నుంచి 19వ తేది వరకు అత్యంత వైభవంగ జరుగనున్నాయి.రాష్ట్రంనుంచేకాక దేశ విదేశాల్లో స్థిరపడిన భక్తులు లక్షల సంఖ్యలో ఈఉత్సవాల్లో పాల్గొంటారని ఆలయ ధర్మకర్తలు అదికారులు అంచనావేస్తున్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండ ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు దేవాదాయశాఖ అదికారులు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. 15వతేది ఆదివారం రాత్రి వేంగమాంబ పేరంటాలు పుట్టినిల్లయిన వడ్డిపాళెంలో జరిగే నిలుపు కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభమౌతాయి. 16న సంతానంలేని మహిళలు అమ్మవారిముందు వరపడే కార్యక్రమాలు జరుగుతాయి, 17న రథోత్సవం, 18న కళ్యాణోత్సవం పసుపుకుంకుమ ఉత్సవం,రాత్రికి ప్రధానోత్సవంజరుగుతుంది. ఈప్రదానోత్సవానికి లక్షల సంఖ్యలో భక్తులు తరలివస్తారు. 19వతేది చివ రిరోజున పొంగళ్ళు,ఎడ్లబండలాగుడుపండాలు జరు గుతాయి




ఈఉత్సవాలను అత్యంత వైభవంగ విజ యవంతం చేసేందుకు కాకర్ల సురేష్ ప్రత్యేక చొరవ తో ఏర్పాటు చేస్తున్నారు. ఉచిత భోజ నవసతి తోపాటు ఆలయానికి వచ్చే మార్గాలలో ప్రత్యేక త్రాగునీటి వసతులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాదికారిణి ఉశశ్రీ తెలిపారు.

## మద్యం త్రాగి వ్యక్తి ఆత్మహత్య



**సీతారామపురం జూన్ 13 ప్రభాతవార్త** మండలంలోని రంగనాయునిపల్లి గ్రామ ఎస్టీ కాలనీకి చెందిన నవరం చిన్న లక్ష్మయ్య (35) అనే వ్యక్తి శుక్రవారం మద్యం మత్తులో పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు నవరం లక్ష్మయ్యకు ఆర్థిక సమస్యలు మట్టు ముట్టిన తరుణంలో మద్యానికి బానిస అయ్యాడని అప్పులు పెట్టుకొని త్రాగడం ఏమిటని కుటుంబసభ్యులు ప్రశ్నించడంతో ఫుల్లుగా మద్యం సేవించి ఇంటి ముందు పడిపోవడంతో కుటుంబసభ్యులు ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతు మృతి చెందాడని అన్నారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృత దేహానికి పోస్టు మార్టం నిర్వహించారు.

## మలేరియా నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయండి



**సీతారామపురం జూన్ 13 ప్రభాతవార్త** కీటక జనిత వ్యాధులైన మలేరియా నియంత్రణలో భాగంగా శుక్రవారం నెల్లూరు జిల్లా మలేరియా అధికారిణి వి . హుసేనమ్మ ఆదేశాల మేరకు సీతారామపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మలేరియా సబ్‌యూనిట్ అధికారి షేక్. గాజుల నౌషద్‌బాబు మెడికల్ ఆఫీసర్ స్వప్నారెడ్డిల ఆధ్వర్యంలో మలేరియా నివారణ మాసోత్సవాలలో భాగంగా మలేరియా అంతం మనతోనే అనే నినాదాలతో ర్యాలీ జరిగింది. ప్రజలందరు ప్రతి శుక్రవారం డ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిబద్ధతతో పాటించాలని అన్నారు. ఇంటి పరిసరాలలో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలన్నారు.రాత్రి సమయంలో నిద్రపోయేటప్పుడు దోమతెరలు వాడాలని సలహాలు సూచనలు ఇచ్చారు.ఈకార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ. మజీద్,ఎంపిహెచ్ఎస్ రియాజ్,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పైనాపురంలో క్రియాశీలక జనసేన సభ్యత్వాలు కిట్లు పంపిణీ

### - జనసేన సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు



**ముత్తుకూరు, జూన్ 13, ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సభ్యత్వాలు చేసిన క్రియాశీలక సభ్యులకి కిట్లను పంపిణీ చేసారు. పార్టీ కోసం పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్రం కోసం ఆలు పెరగని పోరాటం చేసి కష్టకాలంలో కూడా జనసేన జెండాని వదిలిపెట్టని జనసైనికులకి రక్షణ వలయం లాంటి క్రియాశీలక సభ్యత్వాన్ని నమోదు జయించే విధంగా వారికి ఏదైనా ఇబ్బంది జరిగినప్పుడు ప్రమాదవశాత్తు దెబ్బలు తగిలితే హాస్పిటల్ నిమిత్తం 50 వేల రూపాయలు మరణం చెందితే 5 లక్షల రూపాయలు వారి కుటుంబానికి అందే విధంగా ఈ యొక్క క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకురావడం జరిగింది. దీంతోపాటు పార్టీలో భాగస్వామ్యులైన వారికి పార్టీ ఎప్పుడు కూడా అండగా ఉండే విధంగా ఈ యొక్క క్రియాశీలక సభ్యత్వాన్ని చేర్చడం జరుగుతుంది అలా చేయుచున్న వారందరికీ కూడా నేడు ఈ యొక్క సభ్యత్వాలకు సంబంధించిన ఒక ఐడి కార్డు ఒక పత్రం ఇవ్వడంతో పాటు జనసేన పార్టీ అండగా ఉంటుందనేటువంటి ఒక భరోసా ఇచ్చే విధంగా ఈ యొక్క గ్రేసీలకు సభ్యత్వాలు కిట్లను సర్వేపల్లి నియోజ కవర్గంలోని ముత్తుకూరు మండలం పైనాపురం గ్రామపంచాయతీ పరిధిలోని దిబ్బ మీద హరిజన వాడనందు పంపిణీ చేయడం జరిగింది ఇదే విధంగా నియోజకవర్గ మొత్తం కూడా 117 పంచాయితీలో క్రియాశీలక సభ్యత్వాలు తీసుకున్న ప్రతి ఒక్కరికి ఈ కిట్లను పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, బోలా అశోక్, సుమన్, మల్లి ,చిన్న, స్థానిక నాయకులు కావలి మస్తాన్ ,తదితరులు పాల్గొన్నారు.

## తల్లుల కళ్ళల్లో ఆనందం

### - మండల టిడిపి టిఎన్‌టియుఈ అధ్యక్షుడు రాగాల శివకృష్ణ



**ముత్తుకూరు, జూన్ 13, ప్రభాతవార్త** తల్లికి వందనం అమలు కావడంతో తల్లుల కళ్ళల్లో ఆనందం నెలకొందని మండల టిడిపి టిఎన్‌టియుఈ అధ్యక్షుడు రాగాల శివ కృష్ణ పేర్కొన్నారు. మాట్లాడుతూ తల్లికి వందనం ఇంట్లో ఎం త మంది పిల్లలు చదువుకుంటున్నా వారందరికి తల్లికి వందనం అందిస్తున్న ఘనత సిఎం చంద్రబాబు నాయుడుకే అని కొనియాడారు. అలాగే ఆయన అడుగుజాడల్లో తనయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నడుస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదు వుతున్న విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లను పంపిణీ చేస్తున్నారని అన్నారు. అ లాగే రైతు భరోసా, ఆగస్టు నెల నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా అమలు చేసినట్లు తెలిపారు. అలాగే సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నియో జకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. 2047 విజన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకెళ్తున్నారని అన్నారు. పేదల అభ్యున్నతే ప్రధాన ధ్యేయంగా సిఎం చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని ఆయన అన్నారు.

## విద్యుత్ సంబంధించి అంతరాయం



**కొడవలూరు, విడవలూరు, జూన్ 13, ప్రభాతవార్త:** రెండు మండలాల్లో విద్యుత్ సంబంధించి మరమ్మ త్తులు చేయడం జరుగుతుందని కొడవలూరు ఏడి వెంకటేశ్వరరావు ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ తీగలు మరమ్మత్తులు కరణంతో ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలియజేశారు. మండలంలో ప్రజలు అందరూ ఈ సమస్యను గుర్తించాలని కోరారు.

## సబ్ స్టేషన్‌లో మరమ్మతులు: ఏఈ రాములు



కొడవలూరు, జూన్ 13 ప్రభాతవార్త: మండల విద్యుత్ సబ్స్టేషన్ లో మరమ్మత్తుల కారణంతో గండవరం, కొత్త వంగళ్లు, యల్లాయపాలెం, రామన్నపాలెం, పద్మనాభ సత్రం సబ్ విద్యుత్ స్టేషన్లో ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపేయడం జరుగుతుందని ఏ ఈ. ఎం రాములు తెలిపారు. సకాలంలో విద్యుత్‌సరఫరా ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని ఆలోచనతో సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేయడం జరుగుతుంది. మండల ప్రజలు, రైతులు సహరించాలని కోరారు.

## ఈ రోజు కరెంటు ఉండని గ్రామాలు ఇవే

**తోటపల్లిగూడూరు, జూన్ 13, ప్రభాతవార్త** కరెంటు స్తంభాలు వైర్లు రిపేర్లు చేస్తున్న సందర్భంగా తోటపల్లి గూడూరు మండలంలో కొన్ని గ్రామాలకు శనివారం ఉదయం 8.30 నుండి 12.30గంటల వరకు కరెంటు ఉండదని తోటపల్లిగూడూరు కరెంటు ఏఈ సుకుమార్ తెలిపారు. తోటపల్లిగూడూరు మండలంలో వాలిపోయిన కరెంటు స్తంభాలు పాతబడిపోయిన కరెంటు వైర్లు అలాగే కరెంటు వైర్లకు అడ్డంగా ఉన్న చెట్లు నరకడం ఇలాంటి కార్యక్రమం శనివారం ఉదయం ప్రారంభిస్తున్నాము.. కాబట్టి తోటపల్లిగూడూరు మండలంలోని తోటపల్లిగూడూరు, ఈదురు, వరకవిపూడి, అనంతపురం, సాలిపేట, మాచర్లవారిపాలెం, పేడూరు, పాపిరెడ్డిపాలెం తదితర ప్రాంతాలలో ఉదయం 8.30గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు కరెంటు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వినియోగదారులందరూ తమకు సహకరించాలని తోటపల్లిగూడూరు ఏఈ సుకుమార్ తెలిపారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**అల్లూరు, జూన్ 13 ప్రభాతవార్త:** అల్లూరు సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు నిమిత్తం శనివారం ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు అల్లూరు టౌన్. నార్త్ మోపూరు.బీరంగుంట నార్త్ ఆములూరు. గ్రద్దగుంట. బట్రా కాగోళ్లు. గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగ దారులు సహకరించవలసిందిగా అల్లూరు టౌన్ ఏఈ మస్తాన్ షరీఫ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## తీరని ట్రాఫిక్ సమస్య



ఉదయగిరి, జూన్ 13, ప్రభాతవార్త నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో ట్రాఫిక్ సమస్య రోజు రోజుకు పెరిగిపోతూ ఉంది. అధికారులు సూచించిన ప్రదేశం కంటే దుకాణాలు మరింత ముందుకు రావడంతో బస్టాండ్‌లో వాహనాల నిలబడే పరిస్థితి లేకుండా పోయింది. రెండు బస్సులు ఒక సారిగా ఎదురుపడితే ట్రాఫిక్స్ తప్పించి పోయే పరిస్థితి నెలకొంది. ప్రతి రోజు ఉదయం నుంచి సాయంత్రం ఇదే పరిస్థితి వల్ల అటు వాహనదారులు ఇటు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపైకి అక్రమంగా వచ్చిన దుకాణదారులను తరలించే ప్రయత్నం చేస్తే కావాల్సినంత స్థలం వస్తుందని దాని వల్ల ట్రాఫిక్ సమస్య తీరుతుందని స్థానికులు అంటున్నారు.

## దర్గాల అభివృద్ధికి ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేయాలి

### - ఏఐఎస్ ఎస్సీ నేత అహ్మద్ భాష



**ఉదయగిరి, జూన్ 13, ప్రభాతవార్త** ప్రసిద్ధిచెందిన దర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం జాతీయ విధానం రూపొందించి, వాటి నిర్వహణకై ప్రత్యేక దర్గా బోర్డులను ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా సూఫీ సజ్జదా నషీన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అహమద్ భాషా ఖాలిది కోరారు. ఖాదరీయా ఆస్తానాలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రాచుర్యం పొందిన 600 దర్గాలున్నాయని, వాటిని ప్రతిదినం లక్షలాది భక్తులు దర్శించుకొంటున్నారని దర్గాల సంక్షేమం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దర్గాధిపతులు( సజ్జదానషిన్) ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలు పరిష్కరించడం ద్వారా భక్తుకు మేలు చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దర్గాలలో హిందూ, ముస్లిం తదితర అన్ని కులమతాల భక్తులను సమానంగా పరిగణిస్తున్నామని తద్వారా మత సామరస్యాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఇంకా దర్గాలలో సాంస్కృతిక అంశాలను ఏకీకృతం చేయడం ద్వారా సామాజిక ఐక్యత పెంపొందుతుందన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా యువతను తప్పుదోవ పట్టించే తీవ్ర వాద చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమించి, యువతను సన్మార్గంలో నడిపించడం కోసం ఏఐఎస్ఎస్సీ కృషి చేస్తోందని అహమద్ భాషా వెల్లడించారు. ఇస్లాంను భారతీకరించడం ద్వారా దేశ సమైక్యతను సాధించడం, ప్రవక్త బోధించిన ప్రేమ, కరుణ, శాంతి, సామరస్య సోదర భావాలను పెంపొందించడం తమ సంస్థ ఆశయమన్నారు. సమావేశంలో ఆయనతో పాటు జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు దస్తగిరి అహ్మద్, జహూర్, ఖాజ పాల్గొన్నారు.

## గడువులోగా పనులు పూర్తి చేయండి



**ఉదయగిరి, జూన్ 13, ప్రభాతవార్త** ఉదయగిరి ఎంపీడీఓ కార్యాలయం మరమ్మత్తుల పనులను పంచాయతీ రాజ్ అధి కారులు శుక్రవారం పరిశీలిం చారు. ఇప్పటి వరకు జరిగిన పనుల కొలతలను రికార్డు చేశారు. ఎంపీడీఓ కార్యాలయ నిర్మాణం పనులను నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. పీఆర్ఏఈ రాజు ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఆదిరెడ్డి, ఎంపీటీసీ జి.తిరుపతి, వెంగల్‌రెడ్డి, అక్కులరెడ్డి ఉన్నారు.

## 20న ఉదయగిరి మండల సర్వసభ్య సమావేశం



**ఉదయగిరి, జూన్ 13, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి మండల సర్వసభ్య సమావేశం స్థానిక శ్రీశక్తి భవనంలో ఈనెల 20వ తేదీన జరుగుతుందని ఎంపీడీఓ అప్పాజీ ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ మూలి పద్మజ అధ్యక్షతన జరిగే సమావేశానికి జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. మండల స్థాయి అధికారులు సమగ్ర నివేదికలతో రావాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖహౌసింగ్ వెలుగు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వ్యవసాయ శాఖ పంచాయతీ రాజ్ తదితర శాఖలు సమగ్ర నివేదికలతో రావాలని ఎంపీ డీఓ అప్పాజీ కోరారు.

## మండల వ్యవసాయాధికారిగా విజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ



**ఉలవపాడు, జూన్ 13, ప్రభాతవార్త** జిల్లా ఉలవపాడు మండల వ్యవసాయాధికారి డాక్టర్ విజయ్ కుమార్ శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. గతంలో ప్రకాశం జిల్లా కొండపి మండల వ్యవసాయాధికారిగా బాధ్యతలు చేపడుతూ సాధారణ బదిలీపై ఉలవపాడు మండలంకు రావడం జరిగిందని తెలిపారు. వ్యవసాయాధికారి మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయశాఖ నందు అన్నదాత సుఖీభవ పథకంకు సంబంధించి రైతులకు ఈకేవైసీ చేయడం జరుగుతుందని, రైతులు వారి యొక్క ఆధార్ కార్డు తీసుకుని భూమి కలిగిన పరిధిలో ఉన్న రైతు సేవ కేంద్రం వద్దకు వెళ్ళి గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద బయోమెట్రిక్ పద్ధతిన ఈకేవైసీ పూర్తి చేసుకోగలరు అని, లేని యెడల ఈ పథకంకు అనర్హులుగా పరిగణిస్తారు అని, ఉలవపాడు మండల రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## బిఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో భోజనాలు పళ్ళు స్వీట్లు పంపిణీ



బిట్రగుంట జూన్ 13 ప్రభాతవార్త: బోగోలు మండలం ముంగమూరులోని భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించపడుతున్న ఆనాధశరణాలయం లో బిఎంఆర్ యువసేన అధ్యక్షులు సమీఉల్లాఆధ్వర్యంలో భోజనప్యాకెట్లు, స్వీట్లు పంపిణి చేసారు. మండలంలోని అల్లిమడుగు అల్లిమడుగు గ్రామంలో ఇటీవలే రావినూతల రాము అమ్మమ్మ అయిన పొట్టేళ్ల మంగమ్మ పెద్దకర్మ శుక్రవారం జరగడంతో మిగిలిన ఆహారం వారి కుటుంబ సభ్యులైన రావినూతల రాము బిఎంఆర్ యువసేన యువసేన కి సమాచారం అందించారు. దీంతో బిఎంఆర్ యువసేన యువసేన అధ్యక్షులు సమీ మరియు అతని మిత్ర బృందం అక్కడికి చేరుకొని ఆహారం సేకరించి ముంగమూరు ఆదరణ కేంద్రంలో మరియు హైవే మీద బజార్ సెంటర్లో ఉన్న పేదలకి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సమీ మాట్లాడుతూ ఎక్కడ ఆహారం మిగిలిన వృధా చేయకుండా బిఎంఆర్ యువసేన యువసేనకు తెలియజేస్తే మేము అక్కడికి చేరుకొని ఆహారం వృధా కాకుండా పేదలకి అనాధలకు అభాగ్యులకు పంచి పెడతామని తెలియజేస్తూ రావినూతల రాము కుటుంబ సభ్యులకి ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి కుటుంబ సభ్యులు పెనుకొండయ్య,కార్తీక్,వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి సబ్ డివిజన్లో అధికారుల బదిలీలు



**ఉదయగిరి, జూన్ 13, ప్రభాతవార్త** ఉదయగిరి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయాధికారి బదిలీ అయ్యారు. ఉదయగిరి మండల వ్యవసాయాధికారి ఆంజనేయులు నాయక్ పల్నాడు జిల్లా నూజెండ్లకు వరికుంటపాడు ఏవో రవికుమార్ ప్రకాశం జిల్లా హనుమంతునిపాడుకు మర్రిపాడు ఏవో రామ్మోహన్ నెల్లూరు డీఆర్సీకి దుత్తలూరు ఏవో సుబ్బారెడ్డి ఉదయగిరి టెక్నికల్ ఏవోగా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.

## నర్రవాడ బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక బస్సులు



**ఉదయగిరి, జూన్ 13, ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గం పరిధిలోని దుత్తలూరు మండలంలో గల నరవాడలో శ్రీ వెంగమాంబ తల్లి పేరంటాల బ్రహ్మోత్సవాలకు ఉదయగిరి డిపో నుండి 15వ తేదీ నుంచి ఉద యగిరి ఆర్టీసీ డిపో నుండి 24 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డీఎం శ్రీనివాసరావు తెలిపారు. ఉదయగిరి బద్వేల్ పోరుమామిళ్ల సీతారాంపురం నుంచి నడుస్తాయన్నారు. కందుకూరు, కావలి, నెల్లూరు డిపోల నుండి కూడా ప్రత్యేక బస్సులు నడుపుతారు అన్నారు. భక్తులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేయాలని కోరారు. ప్రయాణికులకు బస్సు సౌకర్యార్థం విని వెంటనే కలిగిస్తున్నామని తెలిపారు.

## శ్రీనివాస్ హేచరీని తనిఖీ చేసిన అధికారులు





ఉలవపాడు, జూన్ 13, ప్రభాతవార్త ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని శ్రీనివాస్ హేచరీలో మైనర్ బాలుడైన ఓ కార్మికుడు తీవ్రంగా గాయపడిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కార్మికుడి స్వస్థలం అనకాపల్లి జిల్లాలోని పాయకరంపల్లి మండలం ఈదటం గ్రామం కార్మికుడి పేరు నెమల తేజ తాతారావు(16) పదో తరగతి చదువుతున్న తాతారావు వేసవి సెలవుల కావడంతో తన స్నేహితుడు పని చేస్తున్న శ్రీనివాస హేచరీలో మే నెలలో వచ్చాడు. హెచరీలో రొయ్య పిల్లలు పెంచే ట్యాంక్ క్లీన్ చేయుటకు నిచ్చెను వేసుకుని యాసిడ్ బకెట్‌తో నిచ్చెన మీద దిగుతూ ఉండగా నిచ్చెన పై నుంచి కిందపడి తలకు బలమైన గాయమైంది. యాసిడ్ కళ్ళల్లో పడి కళ్ళు భాగా మంటలుగా ఉండటంతో హేచరీ సిబ్బంది పంటవారిపాలెం ఎల్‌వి ప్రసాద్ ఆసుపత్రిలో చూపించారు. ఫిర్యాదుని స్వగృహం చేర్చారు. అక్కడ హాస్పిటల్లో చేర్చగా చికిత్స జరిగింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఉలవపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మరో వైపు కార్మిక శాఖ అధికారిణి సుజాత శుక్రవారం హేచరీని తనిఖీ చేశారు. చట్టానికి విరుద్ధంగా హేచరీలో ప్రమాదకరమైన పనులు చేయిస్తున్నారేమోనని తనిఖీలు నిర్వహించారు.

## ముగిసిన అడవి పేరంటాలమ్మ తల్లి బ్రహ్మోత్సవాల పొంగళ్ళు



**ఉదయగిరి, జూన్ 13, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని గన్నేపల్లి పంచాయతీలో గల అడవి పేరంటాలమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి జరుగుతున్న బ్రహ్మోత్సవాలు గురువారంతో వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా భక్తులు బండ్లు పొంగళ్ళు కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అమ్మవారి చీరలు వేలం పాటలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఎద్దుల పందాలు బహుమతులు జరిగాయి.

## అన్నదాత సుఖీభవ ఈ కేవైసీ త్వరిత గతిన పూర్తి చేయండి



**బిట్రగుంట జూన్ 13 ప్రభాత వార్త:** మండలంలోని అన్నదాత సుఖీభవ పథకం కింద ఎంపికైన రైతుల నుండి త్వరితగతిన ఈ కేవైసీ పూర్తి చేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని శైలజ గ్రామ వ్యవసాయ శాఖ సచివాలయ కార్యదర్శులును ఆదేశించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం ఆమె బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న వ్యవసాయ శాఖ అధికారిని విజయలక్ష్మి కొడవలూరు మండలానికి బదిలీ కాగా ప్రస్తుతం బాధ్యతలు చేపట్టిన శైలజ జలదంకి మండలం నుండి ఇక్కడకు బదిలీ అయ్యారు ఈ సందర్భంగా ఆమె బాధ్యతలు చేపట్టగానే గ్రామ సచివాలయ వ్యవసాయ శాఖ కార్యదర్శిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖాపరమైన సూచనలు ఇచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వ్యవసాయ శాఖ అధికారినికి వ్యవసాయ శాఖ సచివాలయ కార్యదర్శులు సన్మానించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

బిట్రగుంట జూన్ 13 ప్రభాతవార్త బోగోలు మండలంలో రెండవ శనివారం సందర్భంగా విద్యుత్ మరమ్మతులు చేసేందుకు చెంచు లక్ష్మీపురం, ముంగమూరు, జక్కేపల్లి గూడూరు, జువ్వలదిన్నె(వడ్డి పాలెం ) సబ్స్టేషన్ల పరిధిలో ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నదని కావున వినియోగదారులు తమ శాఖకు సహకరించాలని ట్రాన్స్కో ఎ ఈ జడరాయి ఒక ప్రకటనలో కోరారు.

## నేడు కరంటు సరఫరాలో అంతరాయం

**జలదంకి,జూన్13,ప్రభాతవార్త:** జలదంకి మండలంలోని విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలో శనివారం కరంటు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఎపిఎస్‌పిడిసిఎల్ మండల ఎఇ సునీల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశాడు.కావలి 130కెవి సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తులు కారణంగ సరఫర నిలుపుదల చేస్తారని దీనివల్ల జలదంకి పరిదిలోకూడ సరఫరవుండదని ఆయన చెప్పారు.ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు ఈచర్య వుంటుందని కావున విద్యుత్ వినయోగ దారులు సహకరించాలని ఆయన కోరారు.

# మాక్ యోగాలో అందరూ పాల్గొనాలి



**కావలిరూరల్, జూన్13 ప్రభాతవార్త** 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని పురస్కరించుకుని కావలిరూరల్ మండలంలోని అన్ని సచి వాలయాలవద్ద నేడు మాక్ యోగా కార్యక్రమం జరుగుతుందని కావలి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి చేవూరు శ్రీదేవి శుక్రవారం తెలియచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ యోగా కార్యక్రమానికి యో గాశిక్షకులు అవగాహనపరుస్తారని, ఈ యోగాకార్యక్రమంలో అందరూ పాల్గొ నాలని తెలియచేశారు. యోగాపై ప్రజల్లో విస్తృతంగా చైతన్యం తీసుకురా వాలనే ఉద్దేశంతో రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యోగాంధ్ర కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టడం జరిగిందని తెలియచేశారు. గత 21వ తేదీ నుండి ఈ నెల 21వ తేదీవరకు యోగాపై అనేక శిక్షణాతరగతులు నిర్వహిస్తున్నట్లు తెలియ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ఈ నెల 14వ తేదీన మాక్‌యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలి యచేశారు. యోగాపై ఆసక్తిని పెంపొందించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలియచేశారు. ఈ యోగాకార్యక్రమంలో ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

# విద్యార్థులకు బుక్స్ పంపిణి చేసిన ఎంఈఓ గోవిందయ్య



**కావలిరూరల్, జూన్13 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని వైకుంఠపురం ప్రాథమిక పాఠశాల నందు శుక్రవారం కావలి మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య పాఠశాలను సందర్శించి విద్యార్థులకు బుక్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ బండి గోవిందయ్య మాట్లాడారు. విద్యార్థులు క్రమంతప్పకుండా పాఠశాలకు రావాలని, సన్నబియ్యంతో మంచి భోజనం వసతి కల్పించడం జరుగుతుందని తెలియచేశారు. రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కల్పించే వసతుల గురించి తెలియచేశారు. డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని తిని పాఠశాలను పరిశీలించడం జరిగింది. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వాలి



**కోవూరు, జూన్ 13 ప్రభాతవార్త :** స్త్రీ శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలకు ప్రభుత్వం అందించే సంక్షేమపథకాలు అందించేలా తగు చొరవ తీసుకోవాలని నెల్లూరు జిల్లా అంగన్‌వాడీ అసోసియేషన్ అధ్యక్షురాలు వై. సుజాతమ్మ శుక్రవారం ఎంపీడీవో శ్రీహరిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ శాఖలో పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు ఇచ్చే గౌరవ వేతనం చాలా తక్కువగా ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వారికి అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి స్త్రీ శిశుసంక్షేమ శాఖకు సంబంధించిన ప్రిన్సిపల్ సెక్రటరీకి కూడా జీవో విడుదల చేశారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అందించే తల్లికి వందనం, ఇళ్ల స్థలాలు, పింఛన్ల పథకాలు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు అందించేలా తగు చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె వినతిపత్రంలో పేర్కొన్నారు. అసోసియేసన్ నేతలు వై. సుభాషిని, వరలక్ష్మి, నాగమ్మ, మంజుల,సునీత,తదితరులుఉన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ బషీర్‌కు కూడా వినతిపత్రం అందజేశారు.

# రైతులతో మమేకం కావాలి



**కోవూరు, జూన్ 13 ప్రభాతవార్త :** కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మం డలాలకు సంబంధించిన గ్రామ వ్యవసాయ సహాయకులు తమకు కేటాయించిన విధులు, బాధ్యతల పట్ల నిర్లక్ష్యం వహించకుండా సక్రమంగా నిర్వహించాలని సహాయ సంచాలకులు అనిత అన్నారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన మండల వ్యవసాయాధికారులు, గ్రామ వ్యవసాయ సహాయలకులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ శాఖకు సంబంధించి ఈకేవైసీ అనేది ప్రధనమైన అంశమని, ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత సుఖీభవ పథకంలో రైతుల ఖాతాలో నిధులు జమ కావాలంటే సంబంధిత రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకుని ఉండాలన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులకు అవగాహన కల్పించి యుద్ధప్రాతిపదికన ఈకేవైసీ కార్యక్రమాన్ని నూరుశాతం పూర్తి చేసేలా గ్రామ వ్యవసాయ సహాయకులు తగు చొరవ తీసుకోవాలన్నారు. కేవలం ఈకేవైసీ చేయించని కారణంగా తమకు అన్నదాత సుఖీభవ నిధులు జమ కాలేదని రైతులు చెప్పకూడదన్నారు. గతంలో కూడా ఈకేవైసీ సక్రమంగా చేయని కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. పండించిన పంట విషయంలో రైస్ మిల్లుకు తరలించే విషయంలో సక్రమంగా ఈకేవైసీ చేయని కారణంగా రైతులు ఇబ్బంది పడ్డ సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. అటువంటి విషయాలు మరలా పునరావృతం కాకుండా ప్రతి గ్రామ వ్యవసాయ సహాయకులు వారి వారి పరిధిలో యుద్ధప్రాతిపదికన ఈకేవైసీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ విషయంలో ఇకనైనా నిర్లక్ష్యం విడనాడి బాధ్యతగా వారికి ఇచ్చిన విధులను నిర్వహించాలన్నారు. ఐదు మండలాలకు సంబంధించిన మండల వ్యవసాయాధికారులు, ఏఈఓలు ఉన్నారు.

# వృద్ధులకు ఇంటి దగ్గరే రేషన్ పంపిణీ



**కోవూరు, జూన్ 13 ప్రభాతవార్త :** రేషన్ కార్డు దారులకు నిత్యావసర సరుకులను డీలర్లు పంపిణీ చేయడం జరుగుతుందని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరు గ్రా మంలో ఉన్న చౌక డిపోను శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి షాపులో షాపుకు సంబంధించిన బోర్డు ఏర్పాటు చేసి అందులో స్టాకు వివరాలు, ధరల వివరాలు తప్పక నమోదు చేయాలన్నారు. షాపు పరిసరాలను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వృద్ధులకు ఇంటి దగ్గరే రేషన్ పంపిణీ చేసేలా డీలర్లు తగు చొరవ తీసుకోవాలన్నారుప్రతి డీలర్ ఉదయం 8 గంటల కల్లా సరుకుల పంపిణీ ప్రారంభం చేయాలన్నారు. ప్రతి రోజూ ఉదయం 8 నుంచి 12 గంటల వరకు మధ్యాహ్నం 4 నుంచి 7 గంటల వరకు ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. 15వ తేది వరకు ఈ పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేసేలా సంబంధిత గ్రామాల డీలర్లు తగు చొరవ తీసుకోవాలన్నారు. .ఈ సదర్భంగా ఆయం డీలర్‌కు పలు సూచనలు చేశారు.

# యోగాంధ్ర రాష్ట్రస్థాయి పాటల(సంగీతం) పోటీలకు ఎంపికైన వర్ల గోవిందమ్మ



**కందుకూరు, జూన్ 13, ప్రభాతవార్త** విశాఖపట్నం నగరంలో జూన్ 21న జరగనున్న యోగాంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరు కానున్న భా రత ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొనే కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా స్థాయిలో జూన్13న(శుక్రవారం) నెల్లూ రు నగరంలో జరిగిన పాటల (సంగీ తం) పోటీలలో కందుకూరు మండలం, పందలపాడు గ్రామ సచివాలయం నుంచి పాల్గొన్న వర్ల గోవిందమ్మ నెల్లూరు జిల్లా స్థాయిలో మొదటి బహుమతి గెలుచుకుని, త్వరలో విజయవాడ నగరంలో రాష్ట్ర స్థాయిలో జరగనున్న పాటల పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పందలపాడు గ్రామ సచివాలయం సిబ్బంది, బంధువులు, స్నేహితులు, గ్రామ ప్రజలు గోవిందమ్మను అభినందించారు.

# వ్యవసాయాధికారిగా వాసు బాధ్యతలు స్వీకరణ



**విింజమూరు, జూన్ 13, ప్రభాతవార్త** వింజమూరు మండల వ్యవసాయ శాఖ అధికారిగా ఏ.వాసు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన పొదలకూరు ఏవోగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వింజమూరు వచ్చారు. ఇక్కడ ఇన్‌ఛార్జీ ఏవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీహరినారాయణ కావలికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ రైతుల అవసరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# పమిడిపాడులో సామూహిక అక్షరాభ్యాసం





**ఆత్మకూరు, జూన్13,ప్రభాతవార్త:** మండలంలోని పమిడిపాడు అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం అంగన్‌వాడీ కార్యకర్తలు ఎం.శ్రీదేవి, రత్నమ్మలు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా చిన్నారులతో ర్యాలీ నిర్వహించారు. చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.

**బట్టేపాడులో ...** మండలంలోని బట్టేపాడులో అంగన్‌వాడీ కార్యకర్తలు తిరుపతమ్మ, భారతిల ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో చిన్నారులు, చిన్నారుల తల్లి దండ్రులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

**కరటంపాడులో ...**మండలంలోని కరటంపాడులో అంగన్‌వాడీ కార్యకర్తలు సామ్రాజ్యం, సురేఖ, కృష్ణకుమారి, నిర్మల ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు , మహిళలు, కిశోరబాలికలు, చిన్నారులు పాల్గొన్నారు.

**రామస్వామిపల్లిలో ....** మండలంలోని రామస్వామిపల్లిలో అంగన్‌వాడీ కార్యకర్త కోటమ్మ ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, కిశోరబాలికలు , మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# బాలికల ఉన్నత పాఠశాలలో విద్యాకిట్లు పంపిణి



**బిట్రగుంట జూన్ 13 ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాథరావుపేట జిల్లాపరిషత్ బాలికల ప్లస్ టు ఉన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కిట్లును టీడీపీ మండల కన్వీనర్ ఎం.నాగేశ్వరావు, ప్రధానకార్యదర్శి సుదీర్ బాబులు పంపిణిచేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అవసరమైన సామాగ్రిని కూడా నాణ్యంగా ఉండాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం స్కూల్ బ్యాగ్ తోపాటు స్టడీ మెటీరియల్ కూడా అత్యంత ఖరీదైనది పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు. త్వరలో యూనిఫామ్ కూడా ఇవ్వడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ప్లస్ టు హైస్కూల్ ప్రిన్సిపాల్ గంగాధర్,బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ. నీరజ ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**వింజమూరు, జూన్ 13, ప్రభాతవార్త** వింజమూరు మండలంలో శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం కలుగనని విద్యుత్ శాఖ ఏఈ నాగూర్ వలి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మోటచింతలపాలెంలోని సబ్ స్టేషన్‌లో మరమ్మత్తులు చేస్తున్నందున విద్యుత్‌ను నిలిపివేయడం జరుగుతుందన్నారు. కనుకఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ముం దస్తుగా విద్యుత్ అవసరాలను తీర్చుకోవాలని ఆయన కోరారు.కావున ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

## ఫీజుల నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలుచేయాలి

## విద్యార్థుల తల్లిదండ్రుల డిమాండ్




**కావలి, జూన్13 ప్రభాతవార్త** ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలుచేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. కావలి పట్టణ రైల్వేరోడ్డులోని జర్నలిస్ట్‌క్లబ్‌లో శుక్రవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పిడియస్‌యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కరవది భాస్కర్, విద్యార్థుల తల్లిదండ్రులు ఆమంచి సుబ్బు, కె.మహేంద్రలు పాల్గొని మాట్లాడారు. ప్రైవేటు విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీపై విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. స్కూల్‌ఫీజు కాకుండానే బుక్స్ పేరుతో, యూనిఫామ్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధికమొత్తంలో ముక్కుపిండి వసూలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పండగలకు, స్కూల్ ఫేర్వెల్ ఫంక్షన్‌లకు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల వసూళ్ల విషయంలో స్కూల్ యాజమాన్యం, తల్లిదండ్రులు, స్థానిక విద్యాశాఖ అధికారులతో గవర్నింగ్ బాడీని ఏర్పాటుచేయాలన్నారు. వసూలుచేసే ఫీజులను పాఠశాల నోటీసుబోర్డులో డిస్ప్లే చేయాలని కోరారు. ఇది ఏ పాఠశాలలో అమలు కావడంలేదన్నారు. కనీసం స్కూల్ రీఓపెనింగ్ సమయంలో విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ విద్యాసంస్థలను తనిఖీచేయడం జరుగుతుందన్నారు. ఆతనిఖీలు ఏమయ్యాయో అర్థం కావడంలేదన్నారు. ఎంత ఫీజులువసూలు చేస్తు న్నారో, బుక్స్, యూనిఫామ్‌ల పేరుతో అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారో అన్న విషయాలపై విద్యా శాఖ అధికారులు పరిశీలించిన దాఖలాలులేవని దుయ్యబట్టారు. బుక్స్, యూనిఫామ్‌లపేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి డబ్బులు వసూలు చేయకూడదని చట్టం ఉన్నా ఆచరణలో మాత్రం అమలుకావడం లేదన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు టెక్నో, ఈటెక్నో, ఐఐటి, ఇంటర్నేషనల్ సిబిఎస్‌ఈ, ఒలంపియాడ్ తదితర పేర్లతో తల్లిదండ్రులను మోసంచేస్తూ అధికఫీజులు దండుకుంటున్నారన్నారు. విలేకరులకు, సామాజిక సేవాకార్యకర్తలకు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలకు ఫీజురాయితీ ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికి ఎక్కడా అమలుకావడంలేదన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యాహక్కుచట్టం మూలనపడి మూలుగు తుందన్నారు. 25శాతం ఉచిత సీట్లుకూడా ఇవ్వడంలేదన్నారు. ప్రభుత్వగుర్తింపు పొందిన ప్రైవేట్ విద్యాసంస్థలుగా నడుస్తున్న స్కూల్స్ ప్రభుత్వ జీ.ఓలను, చట్టాలను అమలు చేయడంలేదని దుయ్యబట్టారు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు విద్యాశాఖ అధికారులు ముడుపులకోసం తలొగ్గి నటిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలుపర్చాలని డిమాండ్ చేశారు. అలాకాని పక్షంలో పేద, మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదముందని వారు హెచ్చరికలు చేశారు. లేకుంటే ప్రైవేట్ పాఠశాలల దోపిడీపై ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

# వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, జూన్ 13 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్స వాల్లో భాగంగా ప్రాత :కాలమునే స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బ రామయ్య స్వామి ఆధ్వర్యంలో అభి షేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. రుత్వికులు కృష్ణస్వామి, సుబ్బయ్య స్వామి, మురళి స్వామి, నిరంజన్ స్వామి, ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఎం. మల్లికార్జునరావు, అనురాధమ్మ, కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

# సాంకేతిక సమస్యతో ఆగిన వందే భారత్



నెల్లూరు రూరల్, జూన్ 13, ప్రభాతవార్త నెల్లూరులో సాంకేతిక సమస్యతో వందే భారత్ రైలు గంట పాటు ఆగిపోయింది. యుపి 20701 వందే భారత్ ఎస్సి నుండి టిపిటిపై వరకు ఎన్‌ఎల్ఆర్ మధ్యాహ్నం 12.30 గంటలకు చేరుకుంది. ఆ సమయంలో సాంకేతిక సమస్య కారణంగా 12.58 వరకు నెల్లూరులోనే వందేమాత ట్రైన్ మొత్తానికి రైల్వే టెక్నికల్ టీం సమస్యను పరిష్కరించగా ఆ తర్వాత వందే భారత్ ట్రైన్ బయలుదేరింది. ట్రైన్ ఆలస్యంతో ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు.

# పీజీఆర్ఎస్ పిటిషన్లపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, జూన్ 13 ప్రభాతవార్త :** కోవూరు మండల పరిధిలోని అన్ని గ్రామాలకు సంబంధించిన గ్రామ రెవెన్యూ అధికారులు ప్రజా విజ్ఞప్తుల దినంలో ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ రెవెన్యూ అధికారి వారి వారి పరిధిలో పీజీఆర్ఎస్‌లో వచ్చిన పిటిషన్లను నిశితంగా పరిశీలించి వాటికి తగు పరిష్కారం చూపేలా దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా నీటి తీరువా వసూళ్లపై కూడా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ అధికారుల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో డిప్యూటీ తహసీల్దార్ బషీర్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ సురేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనాథ్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ రమణయ్య, తదితరులు ఉన్నారు.

# బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవు



**కోవూరు, జూన్ 13 ప్రభాతవార్త :** అభంశుభం తెలియని చిన్నారు ల ను పనిలో పెట్టుకుని వారిచేత వెట్టి చాకిరి చేయిస్తుంటే అటువంటి వారిపై తగు చర్యలు తప్పవని కా ర్మిక శాఖ సహాయ కమిషనర్ గౌస్‌బాషా అన్నారు. కార్మిక కమిషనర్ ఆదేశాల ప్రకారం కార్మిక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా బాల కార్మిక టాస్క్‌ఫోర్ కమిటీ తనిఖీలు నిర్వహించి ఓ బాల కార్మికుడిని ఈ సందర్భంగా గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకునే వయస్సులో ఉన్న పిల్లలను బాల కార్మికులుగా పనిలో పెట్టుకున్న యాజ మా న్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఎక్కడైనా చిన్నా రులను బడికి వెళ్లనీయకుండా బాల కార్మికులుగా మారుస్తుంటే అటువంటి వారి వివరాలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లా బాల కార్మిక టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులు, ఎన్జీవోలు ఉన్నారు.

# పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి




**కోవూరు, జూన్ 13 ప్రభాతవార్త :** గ్రామాల్లో ప్రజలు వైద్య సిబ్బందికి సహకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి పి. నాగరాజు తెలిపారు. కీటకజనిత వ్యాధుల నియంత్రణలో భాగంగా ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పోతిరెడ్డిపాలెం సబ్ సెంటర్ పరిధిలో మలేరియా నివారణ మాసోత్స వాల్లో భాగంగా ర్యాలీ మానవహారం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫ్రైడే కార్యక్రమాన్ని నిబద్ధతతో నిర్వహించాలన్నారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఎస్ ఇలియాజ్, ఆరోగ్య కార్యకర్తలు సుధాకర్, కామాక్షమ్మ, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

# అన్ని సచివాలయ కేంద్రాల్లో, ప్రభుత్వస్థలాల్లో యోగా ప్రదర్శన

## కావలి మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్



**కావలి, జూన్13 ప్రభాతవార్త** కావలి పురపాలకసంఘ పరిధిలోని అన్ని సచివాలయ కేంద్రాల్లో, ప్రభుత్వ స్థలాల్లో, ఇతరప్రాంతాల్లో యోగా ప్రదర్శన, యోగాశిక్షణను శనివారం ఉదయం 6:30 గంటలకు నిర్వహిస్తారని కావలి మున్సి పల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. పురపాలక సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, యోగా గురువులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ నెల 21వ తేది రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో యోగాప్రదర్శన, శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. యోగాశిక్షణ, ప్రదర్శన కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలని ఆయన తెలిపారు.

# నా ముగ్గురు పిల్లలకు 39వేలు అకౌంట్లో పడింది... ఎంతో ఆనందంగా ఉంది



**కావలి, జూన్13 ప్రభాతవార్త** తల్లికి వందనం పథకానికి సంబంధించి తన ముగ్గురు ఆడపిల్లలకు ఒకే సారి 39 వేలు తన అకౌంట్లో జమచేయడంతో ఎంతో ఆనందంగా ఉందని ఈ ముగ్గురు పిల్లల తల్లి షేక్.పర్వీన్ శుక్రవారం తెలిపారు. వైసిపి పాలనలో ఒక్కపాపకు మాత్రమే 13 వేలు వచ్చేదని, కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్రమోడి,కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి కృషివల్ల తన ముగ్గురు బిడ్డలకు 39 వేలు తల్లికివందనం డబ్బులు అకౌంట్లో జమ పడిందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. గతంలో యూనిఫామ్,బుక్స్, బ్యాగ్‌లు, బూట్లు కొనాలంటే చాలా ఇబ్బందులు పడేవారమని ఆమె తెలిపారు. అయితే, ఈ రోజు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి కృషివల్ల తన ముగ్గురు పిల్లలకు 39 వేలు జమకావడంతో తన కుటుంబం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కావలి అన్నపూర్ణ మార్కెట్‌లో షాప్‌లో గుమస్తాగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నానని ఇటువంటి పరిస్థితులలో తన ముగ్గురు పిల్లలకు 39 వేలు అకౌంట్లో జమ కావడంతో ఆనందానికి అవధులులేకుండా పోయాయని ఆమె తెలిపారు. తన పిల్లలు నమీర్ 5వ తరగతి, నజ్మా 6వ తరగతి, హబీబ 8వ తరగతిలు చదువుతున్నారన్నారు. తన కుటుంబం తరఫున ఎమ్మెల్యేకుధన్యవాదాలుతెలిపారు. 20వవార్డు టిడిపిప్రతినిధి తిరివీధిప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నా మన్నారు.

# నేడు కావలిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

## ట్రాన్స్‌కో ఏఈ ఎం.నాగార్జున

**కావలి, జూన్13 ప్రభాతవార్త** కావలి పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని ట్రాన్స్‌కో కావలి ఒకటవ పట్టణ ఏఈ ఎం.నాగార్జున తెలిపారు. ఉద యం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. 33/11 కె.వి పుల్లారెడ్డినగర్ ఉపస్టేషన్, 33/11 కె.వి రాజీవ్‌నగర్ (ఇందోర్) ఉపస్టేషన్ల పరిధిలో విద్యుత్ అంతరాయం పునరుద్ధరణ పనులు, చెట్లకొమ్మల తొలగింపు, లైన్లచుట్టూ జంగిల్ క్లియరెన్స్, తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అందుచేత విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు.

# నేడు నాలుగు గంటల పాటు విద్యుత్ కోత

**కోవూరు, జూన్ 13 ప్రభాతవార్త :** కోవూరులోని చిన్న పడుగుపాడు సబ్‌స్టేషన్, పడుగుపాడులోని 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో శనివారం మరమ్మతులు చేయిస్తున్న దృష్ట్యా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలివేయడం జరుగుతుందన్నారు. స్థానిక ట్రాన్స్‌కో డీఈ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేస్తున్న దృష్ట్యా చిన్న పడుగుపాడు, బండారుమాన్యం, నేతాజీనగర్, పడుగుపాడు, గంగవరం గ్రామాల్లో పై వేళల్లో విద్యుత్ సరఫరా ఉండదని, అత్యవసర విభాగానికి సంబంధించిన వారు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

## వైభవంగా చక్రస్నానం,తీర్థవాధి



**కోవూరు, జూన్ 13 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జు స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్స వాల్లో భాగంగా శుక్రవారం స్వామివారికి చక్రస్నానం, తీర్థవాధి కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య స్వామి ఆధ్వర్యంలో సాం ప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ బ్రహ్మోత్స వాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా మాడిశెట్టి మల్లికార్జునరావు, అనురాధమ్మ, కుటుంబ సభ్యులు వ్యవహరించారు.ఆలయ ఈవో చేవూరు కృష్ణప్రసాద్, ఉత్స వ నిర్మాణ కర్తలు మొలకల శ్రీనివాసులురెడ్డి పోలుదాసు శ్రీహరి, గాదిరాజు చక్రవర్తి , రుత్వికులు ఉన్నారు.

## వైభవంగా ధ్వజ అవరోహణం



**కోవూరు, జూన్ 13 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జు స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్స వాల్లో భాగంగా శుక్రవారం రాత్రి ధ్వజ అవరోహణం కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య స్వామి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ధ్వజ అవరోహణ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కారంశెట్టి వెంకటసుబ్బయ్య జ్ఞాపకార్థం వారి సతీమణి సులోచనమ్మ, కుమారులు కారంశెట్టి కిరణ్‌కుమార్ లలితారాణి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చేవూరు కృష్ణప్రసాద్,రుత్వికులు కృష్ణస్వామి, సుబ్బయ్య స్వామి, మురళి స్వామి, నిరంజన్ స్వామి, ఉత్స వ నిర్మాణకర్తలు మొలకల శ్రీనివాసులురెడ్డి పోలుదాసు శ్రీహరి, గాదిరాజు చక్రవర్తి , రుత్వికులు ఉన్నారు.

## విమాన ప్రమాదంలో మరణించిన వారికి జనసేన నివాళి




**నెల్లూరు రూరల్, జూన్ 13, ప్రభాతవార్త** అహ్మదాబాదు విమాన ప్రమాదంలో మరణించిన వారికి జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయంలో క్యాండిల్స్ వెలిగించి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా జనసేన ఇంచార్జ్ హస్తకళా కార్పొరేషన్ చైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్‌తో జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని,ప్రయాణీకులే కాకుండా అభం, శుభం తెలియని మెడికోలు కూడా ఇందులో మరణించడం మరింత బాధాకరంగా ఉంది. మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర్ రామిరెడ్డి, సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్,కార్యాలయం జిల్లా కార్యాలయం ఇన్చార్జ్ జమీర్, జనసేన నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, గుర్రం కిషోర్, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,పట్టణ కార్యదర్శి హేమచంద్ర యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సకల సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలోనే



**కలువాయి జూన్ 13 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచి విద్యార్థులకు సకల సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలోనే చేకూరే విధంగా చొరవ తీసుకుంటుందని పాఠశాల ప్రధానో పాధ్యాయులు జి.వి మురళీకృష్ణా తెలిపారు. మండలంలోని తెలుగురాయిపురం, ఎంపిపిఎస్ పాఠశాల నందు శుక్రవారం సర్వేపల్లి రాధాకృష్ణనన్ విద్యా మిత్ర సంబందించిన బ్యాగులు పాఠ్యపుస్తకాలు తదితర విద్యాసామాగ్రిని విద్యార్థులకు అందజేశారు. ప్రభుత్వం నిపుణులైన ఉపాధ్యాయుల చే సామర్థ్యాలతో కూడిన ఉన్నతమైన విద్య అందిస్తుందని మురళీ కృష్ణ తెలిపారు.తల్లికి వందనం... డొక్కా సీతమ్మ మధ్యహ్నా బోజన పథకం,స్వర్ణాంధ్ర,స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు అమలు చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆర్‌వి కృష్ణారెడ్డి, బి.వినోద్, ఎస్‌పిసి సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కలువాయమ్మ తల్లికి విశేష పూజలు



**కలువాయి జూన్13 ప్రభాతవార్త** కలువాయి గ్రామ దేవత శ్రీకలువా యమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం విశేష పూజలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్ర త్యేక అలంకరణతోపాటు దీపాలంకరణ నిర్వహించారు. అదే విధంగా రాహుకాల పూజలు, ఆలయం నందు ప్రత్యేకంగా నిర్వహించారు. శుక్రవారం సాయింత్రం ప్రత్యేకించి ఉభయకర్తలు ఆధ్వర్యంలో పూజా కార్యక్ర మాల అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ఉభయకర్తలుగా పెసల రమేష్,రాధిక, అల్లంపాటి వేణుగోపాల్‌రెడ్డి,మల్లేశ్వరి, గుజ్జుల రవిశంకర్,ఉమామహేశ్వరీ దంపతులు వ్యవహారించారు.భక్తులు ఈకార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం




**నెల్లూరు,జూన్ 13,ప్రభాతవార్త- వైద్యం** రక్తదానం ప్రాణదానంతో సమానమని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాతఅన్నారు.శుక్రవారం ఉదయం భారతీయ స్టేట్ బ్యాంక్ 70వ వార్షికోత్స వ వేడుకలలో భాగంగా రెడ్ క్రాస్ సౌజ న్యంతో రంగనాయకులపేట భార తీయ స్టేట్ బ్యాంక్ రీజినల్ కార్యా లయ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సుజాత హాజరై రక్తదాన ప్రాధాన్యతను వివరించారు. సమాజంలో రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. మనం చేసే రక్తదానం ఒక నిండు ప్రాణాన్ని నిలుపుతుందన్నారు. శారీరకంగా రక్తదానంతో అనేక ప్రయోజనాలు న్నాయన్నారు. ప్రతి ఒక్కరు కూడా రక్తదానంపై అపోహలు వీడి స్వచ్ఛందంగా రక్త దానం చేసేందుకు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ పి.మురళీనాయక్ మాట్లాడుతూ సమాజ సేవలో ఎస్‌బీఐ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మందికి పైగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌గా సుభద్ర బాధ్యతలు



**సైదాపుపురం, జూన్ 13, ప్రభాతవార్త** సైదాపురం మండలం నూతన తహశీల్దార్‌గా ఎం.సుభద్ర శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన ఈగ రమాదేవి మనుబోలు మండలానికి బదిలీపై వెళ్ళడంతో సుభద్ర బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణ బదిలీల్లో భాగంగా మండలానికి రావడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ పరమైన సమస్యలు ఉంటే ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మండల టీడీపీ నాయకులు అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు, వరిగొండ సురేంద్ర, పాములూరు శ్రీనివాసులు నాయుడు, కందాటి విజిల్ రెడ్డి, రాఘవరెడ్డి తదితరులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉరివేసుకుని మహిళమృతి

**కావలిరూరల్, జూన్ 13 ప్రభాతవార్త** కావలిరూరల్ మండలం పెద్దదిన్నెపాలెం గ్రామానికి చెందిన మోర్ల ప్రసన్న(28) ఉరివేసుకుని మృతిచెందడం జరిగింది. కావలి రూరల్ పోలీసుల వివరాల మేరకు కావలి రూరల్ మండలం పెద్దదిన్నె గ్రామానికి చెందిన మోర్ల ప్రసన్న కావలి పట్టణంలోని ఐఎయస్ స్కూల్ నందు మ్యాథ్స్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారని తెలియచేశారు. సుమారు 2 సంవత్స రాలనుండి ప్రసన్న తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ అన్ని ఆసుపత్రులలో చికిత్స పొందుతూ కడుపునొప్పి తగ్గనందున అప్పుడప్పుడు చనిపోవాలని తల్లిదండ్రులతో చెబుతున్నట్లు తెలియచేశారు. తల్లిదండ్రులు ప్రసన్నకు ధైర్యం చెప్పడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ప్రసన్న ఈ నెల 12వ తేదీ సాయంత్రం స్కూల్‌కు వెళ్లి ఇంటికి వచ్చి విపరీతమైన కడుపునొప్పితో బాధపడుతూ భర్త మోర్ల గోపికి కాసేపు విశ్రాంతి తీసుకుంటానని చెప్పి బెడ్‌రూమ్‌లోకి వెళ్లి పడుకోవడం జరిగిందని తెలిపారు. విపరీతమైన కడుపునొప్పితో చనిపోవాలనే ఉద్దేశంతో ప్రసన్న ఎవరూలేని సమయంలో గడియపెట్టి చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నట్లు తెలియచేశారు. ప్రసన్న భర్త గోపి బయటనుంచి వచ్చి చూడగా ప్రసన్న ఫ్యాన్‌కు వేళాతుండగా చూసి పెద్దగా అరుస్తూ చుట్టుపక్కలవారి సహాయంతో ఆటోలో తీసుకుని కావలిలోని ఆనంద్ హాస్పిటల్‌కు తీసుకునిరావడం జరిగిందన్నారు. డాక్టర్ పరిశీలించి ప్రసన్న అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించడం జరిగిందన్నారు. మృతురాలి తండ్రి జంపాని శీనయ్య కావలి రూరల్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కావలి రూరల్ ఎస్ఐ సిహెచ్ తిరుమలరెడ్డి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



**వింజమూరు, జూన్ 13, ప్రభాతవార్త** మండలం జనార్ధనపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లపునేని మల్లేష్ చౌదరి సోదరుడు నల్లపునేని నాగార్జున (28) శుక్రవారం మృతి చెందగా స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అందుబాటులో లేనందున ఆయన ఆదేశాల మేరకు పొలిటికల్ మేనేజర్, మాలేపాటి చైతన్య వింజమూరు టీడీపీ నాయకులు కలిసి మృతుని గ్రామంకు వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నాగార్జున భౌతిక కాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి కాకర్ల చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుడు నల్లపునేని నాగార్జున కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చరవాణి ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, చల్లా శ్రీనివాసుల యాదవ్, కొండపల్లి వెంకటేశ్వర్లు ఉన్నారు.

## పశుసంవర్ధకశాఖ ఏడీగా చెన్నకేశవులు



**వలేటివారిపాలెం జూన్ 13, ప్రభాతవార్త** వలేటివారిపాలెం ఏరియా వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్‌గా డా॥ఎంతోటి చెన్నకేశవులు విధుల్లో చేరారు.తూర్పు గోదావరి జిల్లా గోపాలపురంలో పని చేస్తున్న చెన్నకేశవులు బదిలీపై ఇక్కడకు వచ్చారు.గత ఐదేళ్లుగా ఇక్కడ సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న డా॥ కె.వి బ్రహ్మయ్యను అద్దంకికి బదిలీ చేశారు. లింగసముద్రం, వలేటివారిపాలెం మండలాలకు ఏడీగా ఆయన విధులు నిర్వహించారు.విధి నిర్వహణలో సేవాధృక్పథంతో ఆయన పనిచేశారు. మితబా షిగా, మృధుస్వబావిగా ప్రజామన్ననలు పొందారు.ఐదేళ్లకి పైగా సర్వీసు పూర్తి కావడంతో ఆయన బదిలీ అయ్యారు. డా॥ చెన్నకే శవులు సైతం పశువైద్యాదికారిగా లింగసముద్రం,వలేటివారిపాలెం తదితర మండలాల్లో పనిచేసిన అను భవ ం ఉంది.పశుపోషకులకు తలలో నాలుకగా పనిచేసినఅనుభవం ఉంది.ఈ నేపద్యంలో ఈయన రాకను పలువురు పశుపోషకులు స్వాగతిస్తున్నారు. అదేవిధంగా వలేటివారిపాలెంల వ్యవసాయాధికారిగా శేషారెడ్డి విధుల్లో చేరారు.ఇక్కడ పనిచేస్తున్న హేమంత్ భరత్ కుమార్‌ను ఈవోఆర్డీ రమేష్‌బాబులు బదిలీ అయ్యారు.

## కార్పొరేషన్ లో బాధ్యతలు స్వీకరించిన పలువురు అధికారులు

**నెల్లూరు కార్పొరేషన్,జూన్ 13 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగం ఇన్చార్జ్ ఈ.ఈ గా అనిల్‌కుమార్ ,పట్టణ ప్రణాళిక విభాగం అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా రఘునాథ రావు ,ఎఫ్‌ఏసి ఎగ్జామినర్ గా డి.సింహాద్రి ,ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా బి.ఎమ్.వి నరసింహారావు ,ఎ ఈ హర్షిత లు శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వారు కమిషనర్ ఛాంబర్ లో వై.ఓ నందన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## క్యాన్సర్ కేర్ ను విస్తరించేందుకు రూ.550కోట్లు ప్రకటించిన ఐసిఐసిఐ బ్యాంకు

**నెల్లూరు,జూన్13 ప్రభాతవార్త-విద్య** రాష్ట్రంలో క్యాన్సర్ కేసు విస్తరించేందుకు టాటామెమోరియల్ సెంటర్(టిఎంసి) కి రూ.550కోట్లు ఇచ్చేందుకు తాముసిద్ధంగా ఉన్నామని ఐసిఐసిఐ బ్యాంకు ఛైర్మన్ ప్రదీప్ కుమార్ సిన్హా తెలిపారు. శుక్రవారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తూర్పు భాతరదేశంలోనే అత్యుత్తమ స్పెషలైజ్డ్ క్యాన్సర్ చికిత్సా కేంద్రాల్లో ప్రముఖస్థాచిలో నిలిచేలా విశాఖలో హోమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్ అండ్‌రీసెర్చ్ సెంటర్ నూతన భవనాన్ని ఏర్పటుచేయనున్నామన్నారు. సుమారు3.9ల క్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యుత్తమ మెడికల్ ప్రమాణాలతో ఈ నిర్మాణం సాగుతుందన్నారు. ఎదిమిది అంతస్తుల ఐసిఐసిఐ ఫౌండేషన్ బ్లాక్ ఫర్ చైల్డ్, బ్లడ్ క్యాన్సర్ భవనం అందుబాటులోకి రాగానే ఏటా 3000 మందికి బాధితులకు సేవలు అందించేందుకు సిద్ధమౌతుందన్నారు. వార్షికంగా 6200మందికి వైద్య సేవలు అందించటం జరుగుతుందన్నారు. 215 పడకలు ఉన్న ఈ భవనం 2027 నాటికి పూర్తి కానుందన్నారు. అలాగే తమబ్యాంకు ఈడి సందీప్ బాత్రా,టాటా మెమోరియల్ డైరెక్టర్ సుదీప్‌గుప్తా, ఆధ్వర్యంలోశంకుస్థాపన కూడా పూర్తిచేసుకోవటం జరిగిందన్నా రు.ఆడిటోరియంను సైతం ఇందులో ఏర్పాటుచేసేందుకు సన్నాహకాలు చేస్తున్నామ్నారు. ఐసిఐసిఐ ఉదారతలకు ఇది ప్రత్యేక్ష నిదర్శనమన్నారు. విశాఖలో ఛైల్డ్, బ్లడ్‌క్యాన్సర్ విభాగంలో ఈ సేవలను అందుబాటులో ఉంటాయన్నారు. అందరూ దీనిని వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మాలకొండ హుండీ ఆదాయం రూ.1.14కోట్లు



**వలేటివారిపాలెం జూన్ 13, ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామివారికి ఆలయ హుండీల ద్వారా రూ.1,14,73,106ల మేర ఆదాయ సమకూరింది.మాలకొండ ఆలయ ప్రాంగణంలో శుక్రవారం సుమారు 30మంది ఆలయ సిబ్బంది ఈ హుండీలను లెక్కిం చారు.కందుకూరు గ్రూపు దేవాలయాల ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ పర్యవేక్షించారు.భక్తులు తమ తమ కానుకలను,మొక్కుబడులును, పిడికిటి రూకలును, నిలువుదోపిడిలను స్వామివారికి సమర్పించు నిమిత్తం ఆలయ పరిధిలో హుండీలను అందుబాటులో ఉంచారు. గత శనివారానికి కేవలం 11శనివారాలలోనే ఇవి నిండాయి.దీంతో ఆలయ ప్రాంగణంలో లెక్కించారు. ఈ నగదుతోపాటు 0.308 గ్రాముల బంగారం,2415 గ్రాముల వెండి, 251అమెరికా డాలర్స్,80సింగపూర్ డాలర్సు, మలేషియా కరెన్సీ 2, 20ఇంగ్లాండు కరెన్సీ, వియత్నాం కరెన్సీవెయ్యి డాంగే, సౌతాఆఫ్రికన్ కరెన్సీ 100చొప్పున భక్తులు స్వామి వారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు



**మనుబోలు జూన్ 13 ప్రభాతవార్త** కాగితాలపూరులో శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్వేపల్లి టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శృతిరెడ్డి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించిన రాజగోపాల్ రెడ్డి దంపతులు రాజగోపాల్ రెడ్డి కామెంట్స్ సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఇంటింటికీ వెళ్లే కార్యక్రమం చేపట్టాం గడప గడపకు వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నాం. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో ప్రతి సమస్య పరిష్కరిస్తాం టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో వ్యవస్థలన్నింటిని గాడిలో పెడుతూ సుపరిపాలన అందిస్తోంది సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తోంది దేశంలోని ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ గా రూ.4 వేలు అందిస్తున్నారు దీపం పథకం కింద మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తున్నారు నిన్ననే తల్లికి వందనం కార్యక్రమం ప్రారంభమైంది ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అంత మందికీ తల్లికి వందనం లబ్ధి చేకూరుతోంది ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకం అమలులోకి రాబోతోంది ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం అమలులోకి రానుంది

## ఇంటింటికీ సోమిరెడ్డి కుటుంబం కార్యక్రమం



**మనుబోలు జూన్ 13 ప్రభా త వార్త** ఐదో రోజైన గురువారం మండలం బండే పల్లిలో పర్యటించిన సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శృతిరెడ్డి ఇం టింటికీ వెళ్లి ప్రజలను పేరుపేరునా పలకరిస్తూ సమస్యలపై ఆరాపలు సమస్యలను స్థానికులు ప్రస్తావించగా.వాటి పరిష్కారానికి అప్పటికప్పుడే దిశానిర్దేశం ఎంత మంది పిల్లలున్న అందరికీ తల్లికి వందనం పథకం అమలు చేయడంపై లబ్ధిదారుల్లో ఆనందం

## టిప్పర్ ఢి కొని వ్యక్తి దుర్మణం





**వెంకటాచలం,జూన్ 13,ప్రభాత వార్త:** మండల పరిధి లోని సర్వేపల్లి కోర్టు రోడ్డు సమీపంలోని నంద గోకులం వద్ద టిప్పర్ ఢి కొని వ్యక్తి దుర్మణం చెందిన సంఘటన చోటు చేసుకుంది వివరాలు తాటిపత్తిపాళెం గ్రామానికి చెందిన గుమ్మ వెంకట రమ ణయ్య(48) గెదలు తోలుకు నేందుకు తన మోటర్ బైక్ పై వెలు తుండగా నంద గోకులం వద్ద టిప్పర్ కంకర్ లారీ ఢీ కొనింది దీంతో వెంకట రమణయ్య అక్కడికక్కడే లారీ చెక్రాల కింద పడి మృతి చెందినాడు దీంతో విశయం తెలుసుకున్న వెంకటాచలం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం గల కారణాలు తెలుసుకొని కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆటో బోల్తా,ఒక్కరు మృతి ఏడు మందికి గాయాలు -బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి





**వెంకటాచలం,జూన్ 13,ప్రభాతవార్త:** వెంకటాచలం మండల పరిధిలోని సర్వేపల్లి సమీపంలోని మల్లుగుంట సంఘం వద్ద ఆటో బోల్తా పడి ఒక్కరు మృతి చెందగా ఏడు మందికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది.ఇడిమేపల్లి పంచాయతీలోని పలుకూరువారి పాళెం గ్రామానికి చెందిన మహిళలు ఆటోలు వ్యవసాయ పనులు నిమిత్తం పొట్టెంపాడు గ్రామానికి వెల్తుండగా మల్లుగుంట సంఘం రాగానే ఎదురుగా బైకు రావడంతో బైకుని తప్పించే ప్రయత్నంలో ఆటో బోల్తా పడింది.ఈ ప్రమాదంలో ఆటో లో సుమారు పది మంది ఉండగా మల్లి లక్ష్మీదేవమ్మ అనే మహిళ అక్కడికక్కడే మృతిచెందింది మిగిలిన ఏడు మందికి గాయాలు కావడంతో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.విశయం తెలుసుకున్న వెంకటాచలం ఎస్సై ఆంజినేయులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి గాయాలుతో ఉన్న మహిళలను వైద్య పరీక్షలు నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**-బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి** రోడ్డు ప్రమాదంలో ఆటో బోల్తా పడిన విశయం తెలుసుకున్న సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అటాహుటిన నెల్లూరు ఆసుపత్రికి చేరుకున్నారు.చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.అనంతరం మృతి చెందిన మల్లి లక్ష్మీదేవమ్మ మృతు దేహం వద్దకు వెళ్లి నివాళులర్పించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని పార్టీ పూర్తిగా అండగా ఉంటుమాని తెలిపారు.ఈ కార్యక్రమాలు ఇడిమేపల్లి నీటి సంఘ అధ్యక్షులు ఏలూరు కృష్ణ రెడ్డి మాజీ సర్పంచ్ మాజీ సీనయ్య ఏడుకొండలు పెద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ధైర్యంగా ఉండండి.. అంతా మంచే జరుగుతుంది - కాకాణి పూజితమ్మ



**నెల్లూరు, జూన్ 13, ప్రభాతవార్త- వైద్యం** వెం కటాచలం మండలం పోర్టు రోడ్డులో ప్రమా దవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై నెల్లూరు ప్ర భుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తిరుమలమ్మపాలెం గ్రామానికి చెందిన వెంకటకృ ష్ణయ్యను పరామర్శించి ధైర్యం చెప్పిన మాజీ మంత్రి , ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె కాకాణి పూజితమ్మ. వెంకట కృష్ణయ్య ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని కోరిన కాకాణి పూజితమ్మ

## టీడీపీ నెల్లూరు నగర ప్రధాన కార్యదర్శి కొల్లూరు బాలకృష్ణ చౌదరికి సర్వేపల్లి ఎమ్మెల్యే పరామర్శ



**నెల్లూరు, జూన్ 13, ప్రభాతవార్త - వైద్యం** నెల్లూరు నగరంలోని ఎన్టీఆర్ నగర్‌లో బాలకృష్ణ చౌదరి తండ్రి కొల్లూరు వెంకట రమణయ్య చౌదరి భౌతిక కాయానికి నివాళులర్పించిన సోమిరెడ్డి. బాలకృష్ణ చౌదరితో పాటు కుటుంబ సభ్యులకు పరామర్శ. వెంకటరమణయ్య చౌదరి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానన్న సోమిరెడ్డి.